# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక




గుజరాత్‌లో విషాదం...

2 లో..


అమలాపురం | సంపుటి : 10 సంచిక : 41 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 02 ఏప్రిల్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 41 02-04-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




## ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు ఒకప్పుడు నొక్కిన

# అన్ని బటన్లకూ సమానం

- : సీఎం చంద్రబాబు
- ప్రజలే ఫస్ట్ .. సమానంగా సంక్షేమం, అభివృద్ధి %-% చంద్రబాబు
- %వారసత్వంగా ?10 లక్షల కోట్ల అప్పు
- అమరావతికి పూర్వవైభవం తెస్తాం
- గాడిలోపడ్డ పోలవరం%-%విశాఖ ఉక్కు
- వచ్చే నెలలో తల్లికి వందనం ప్రారంభం
- త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహిస్తాం
- మే. జూన్ నెలల్లో మత్స్యకారులకు ?20వేలు ఇస్తాం
- కొత్త గొల్లపాలెంలో పింఛన్లు అందజేసిన సీఎం చంద్రబాబు
- ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం

బాపట్ల ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు పేదల సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన చంద్రబాబు అనంతరం ప్రజా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఇప్పుడు తాను ఇస్తున్న ఫించన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం అని అన్నారు. పింఛన్ల రూపంలో నెలకు రూ. 2,722 కోట్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఏడాదికి రూ. 33,100 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. గతంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదని, కానీ నేను ఒక నెల పింఛను తీసుకోకపోతే రెండవ లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చానని వివరించారు. రెండు నెలలు పింఛన్లు తీసుకోనివారు 93,300 మంది ఉన్నారని వెల్లడించారు. డబ్బు మిగుల్చుకోవాలనుకుంటే నెలకు రూ. 76 కోట్లు మిగులుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు అండగా ఉండాలని నెలకు అదనంగా రూ. 76 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటిన్నర లక్షల కుటుంబాలకు గాను 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సగటున రెండున్నర కుటుంబాలకు పింఛను ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదని అన్నారు. కొందరికి సంపాదించే దాని కంటే ఎక్కువ ఆదాయం వస్తోందని తెలిపారు. పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతోందా? లేదా? అనేది తెలుసుకుంటున్నానని అన్నారు. పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు... గౌరవంగా పింఛన్లు ఇవ్వాలని సిబ్బందికి చెబుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1వ తారీఖునే 98 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చంద్రబాబు వెల్లడించారు. “పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా జీవితాశయం. అందుకే మార్గదర్శి బంగారు కుటుంబం పేరుతో కొత్త విధానం తీసుకువస్తున్నాం. పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం. ఇంటింటికీ సౌర విద్యుత్ వెలుగులు అందాలి. తాగునీరు, డ్రెయినేజీ, వంట గ్యాస్, ఇంటర్నెట్ సహా అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. ప్రతి గ్రామం మోడల్ గ్రామం రూపుదిద్దుకోవాలి. ప్రజలే ముందు... ఆ తర్వాతే మిగతా పనులు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాను. రాష్ట్ర పునర్ నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలోనే చెప్పాను. గతంలో ఇచ్చిన మాట ప్రకారమే ముందుకెళుతున్నాం” అని వివరించారు.

**కొత్తగొల్లపాలెం టిడిపికి కంచుకోట : సిఎం చంద్రబాబు**

కొత్తగొల్లపాలెం టిడిపికి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. ” గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్ ” అని తెలిపారు.

ప్రజలే ఫస్ట్ .. సమానంగా సంక్షేమం, అభివృద్ధి %-% చంద్రబాబు సంక్షేమం అభివృద్ధి సమానంగా నిర్వహించి, వనరులను వినియోగించి సంపద సృష్టించి, పేదలకు ఖర్చుపెట్టి పేదరికం లేని సమాజాన్ని సృష్టించడమే తన జీవిత ఆశయమని సీఎం చంద్రబాబు అన్నారు. . వారసత్వంగా తనకు అప్పు వచ్చిందని , ప్రస్తుతం ఆ అప్పు ?10 లక్షల కోట్లని

- తరువాయి 2లో..



## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

- నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేశ్
- మంగళగిరిలో మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం
- మన ఇల్లు-మన లోకేశ్ పేరుతో పట్టాల పంపిణీ
- ఏప్రిల్ 3 నుంచి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం

అమరావతి ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నారా లోకేశ్ హామీ మేరకు మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార సమయంలో నారా లోకేశ్ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ


- తరువాయి 2లో..




## వాట్సప్‌లో ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు

అమరావతి ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 12-15 మధ్య విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఏప్రిల్ 6 నాటికి మూల్యాంకనం పూర్తవుతుంది. ఆ తర్వాత కంప్యూటరీకరణ వర్క్ ఉంటుంది. దీనికి ఐదారు రోజులు సమయం పడుతుంది. ఈసారి వాట్సప్‌లోనే ఫలితాలు విడుదల చేయనున్నారు. ఇందుకోసం ఒక్కో విద్యార్థి మార్కులను పీడీఎఫ్ రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఇవే షార్ట్ మెమోలుగా ఉపయోగపడనున్నాయి. గతంలో ఫలితాలు ఇచ్చి, ఆ తర్వాత షార్ట్ మెమోలను ఆన్‌లైన్‌లో ఉంచేవారు. ఈసారి వాట్సప్‌లో ఫలితాలు ఇస్తున్నందున పీడీఎఫ్ రూపంలో మార్కులు ఇవ్వనున్నారు.



## ఏపీ,తెలంగాణకు వచ్చే 3 రోజులు వర్షాలు..



అమరావతి ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలుగు రాష్ట్రాల్లో ఎండల నుంచి ఉపశమనం లభించనుంది. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, ఈ రోజు (ఏప్రిల్ 1) నుంచి మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. గత కొన్ని రోజులుగా తీవ్ర ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది తాత్కాలిక ఉపశమనాన్ని అందించనుంది. వాతావరణ పరిస్థితులు దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుండి విదర్భ, మరత్వాడ సమీప ప్రాంతంలోని ఆవర్తనం మీదుగా మధ్య మహారాష్ట్ర వరకు కొనసాగుతోన్న ద్రోణి ప్రభావంతో మరత్వాడ దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి

- తరువాయి 2లో..

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై వైరల్ అవుతున్న సీసీ కెమెరా ఫుటేజ్

అమరావతి ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పాస్టర్ ప్రవీణ్ కుమార్ ఒక వైన్ షాపు వద్ద మద్యం కొంటున్నట్లుగా ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో కనిపిస్తోంది. దీనితోపాటు ఆయన రోడ్డు పక్కన తన వాహనాన్ని ఆపి కూర్చున్న ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ సీసీటీవీ ఫుటేజ్ ఎవరు విడుదల చేశారనే దానిపై స్పష్టత లేదు. ఈ కేసు డీల్ చేస్తున్న ఏలూరు పోలీసులు, తూర్పు గోదావరి పోలీసులు ఈ ఫుటేజ్ తాము రిలీజ్ చేసింది కాదని చెప్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా తాము సేకరించిన సీసీ కెమెరా ఫుటేజ్‌లో దృశ్యాలను తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ, ఏలూరు ఐజీ మీడియా సమావేశంలో ప్రదర్శించారు.



**పాస్టర్ ప్రవీణ్ మృతిపై వైరల్ అవుతున్న సీసీ కెమెరా ఫుటేజ్**

**హైదరాబాద్‌లో బయలుదేరినప్పటి నుంచీ ..**

మార్చి 24న ప్రవీణ్ కుమార్ పగడాల హైదరాబాద్‌లో బయలుదేరినప్పటి నుంచీ తూర్పుగోదావరి జిల్లాలోని కొంతమూరు నయారా పెట్రోల్ బంక్ సమీపంలోని జాతీయ రహదారి పల్లపు ప్రాంతంలో పడిపోయి మరణించిన చోటు వరకు సేకరించిన వివిధ ప్రాంతాల్లోని సీసీ ఫుటేజ్ ఇందులో ఉంది.

**కొనసాగుతున్న దర్యాప్తు**

ప్రవీణ్ పగడాల హైదరాబాద్ నుంచి మార్చి 24న ఉదయం బుల్లెట్‌పై బయలుదేరారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కొంతమూరు రహదారి వద్ద అదే రోజు రాత్రి 11.42 గం.లకు ప్రమాదానికి గురైనట్లు సీసీ టీవీ ఫుటేజ్‌లో కనిపిస్తోంది. మార్చి 25 ఉదయం అక్కడ ఆయన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ సమయంలో గాయాలతో పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతదేహం కనిపించింది. దీంతో ఆయన హైదరాబాద్ లో బయలుదేరినప్పటి నుంచి రాజమహేంద్రవరం సమీపంలోని కొంతమూరు వరకు ఆయన ప్రయాణం చేసిన ప్రతిచోటా సీసీ టీవీ ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారు. అలాగే ఆయన ఎవరెవరినీ కలిశారనే దానిపైనా ఆరా తీస్తున్నారు. “విజయవాడ, రాజమహేంద్రవరంలోని దాదాపు 300 సీసీ కెమెరాల ఫుటేజీలను విశ్లేషించాం.” అని ఏలూరు పోలీసులు తెలిపారు. మార్చి 25 తెల్లవారుజామున ఆయన మృతదేహం కనిపించింది. అంతకు ముందు సీసీటీవీ ఫుటేజ్‌లో ఆయన కొవ్వూరు టోల్ గేట్ వద్ద బైక్ నడుపుతూ కనిపించారు.

**తలకు గాయాలై చనిపోయి ఉంటారని పోలీసుల అంచనా**

ఇది రోడ్డు ప్రమాదమని, బైక్ ప్రమాదవశాత్తు

- తరువాయి 2లో..



# సంపాదకీయం

## ప్రాణాలతో 'యాపా'రం!

మహాభారత యుద్ధం ఎందుకు జరిగిందని మనకు మనమే ప్రశ్న వేసుకుని ఆలోచిస్తే, జూదంలో కోల్పోయిన రాజ్యాన్ని , ఆఖరికి భార్యను కూడా కోల్పోవడం, తిరిగి రాజ్యాన్ని పొందేందుకు కురుక్షేత్ర యుద్ధమే తప్పలేదు. అది భారత కథ. రాజుల నాటి కథ. రాజులు జూదం ఆడటం రివాజు ఆనాటికి. ఎప్పుడయినా జూదం ఆశతో, అత్యాశతో కూడుకుని దురాశగా పరిణామం చెందుతుంది. ఆఖరికి అందరినీ ముంచుతుంది. జూదమూ ఓ రకమైన పందెమే! బానిస సమాజంలోనైతే పందెం కాసి, ఇద్దరు బానిసలను బల ప్రయోగానికి, చంపుకోవడానికి పురికొల్పేవారు. పందాల్లో చంపడం, చావడం ఖాయంగా ఉండింది. ఇప్పటి కోడి పందేలలాంటిదన్నమాట. ఇదొక భూస్వామిక విధానపు క్రూరవినోదం. ప్రజలు దీనికి సమిధలు, ప్రజాధనం దీనికి సమర్పణం. ఇప్పుడిక ఆధునిక వ్యాపార సమాజంలో లాభాల ఆశల ఎరకు చిక్కి బలైపోతున్న సామాన్య ప్రజల దీనగాథలు కోకొల్లలు. ఈ దోపిడీ వ్యవస్థలో కునారిల్లిపోతున్న, దారిద్ర్యం ముంచెత్తుతున్న సామాన్య ప్రజల ఆశలను, ఆవేశాలను వినియోగించుకుని మరింత దోపిడీకి పాల్పడుతున్న పాచికే ఈ పందెం, బెట్టింగ్, మల్టీ లెవల్ మార్కెటింగ్ మొదలైన సాధనాలు. ప్రపంచీకరణ, రియలెస్టేటు బూమ్‌లు సమాజంలో 'ఈజీమని'ని పరిచయం చేశాయి. ఆ భ్రమలో పడి అనేకమంది తమ జీవితాలను, సంసారాలను, కుటుంబాలను ధ్వంసం చేసుకుంటున్నారు.

ఇప్పుడీ డిజిటల్ యుగంలో బెట్టింగ్‌యాప్‌ల రూపంలో సైబర్ దోపిడీకి తెరలేపారు నయాజూదగాళ్లు. వేల కోట్ల రూపాయల్ని సామాన్యుల నుండి కొల్లగొట్టే సంస్థలు వేలకొలది పుట్టుకొచ్చాయి. మన రాష్ట్రంలోనే వందలమంది ప్రాణాలను ఈ బెట్టింగ్ యాప్‌లు బలితీసుకున్నాయి. భర్తలకు తెలియకుండా భార్యలు, భార్యలకు తెలియకుండా భర్తలు ఈ ఆటలకు బానిసలై కుటుంబాలనే హతమార్చుకున్నారు. డబ్బులు ఎక్కువొస్తాయని ఆశ పడుతున్న వాళ్లకు అత్యాశను కల్పిస్తూ, వారి కండ్లముందే గొప్ప కథనాలను వినిపించి, మెస్మరిజానికి గురిచేస్తూ లక్షాధికారులు కోటీశ్వరులు అయిపోయినట్లుగా భ్రమాత్మక ఊహాలోకి తీసుకు వెళతారు. మొదట చిన్నచిన్నగా లాభాల ఎర చూపిస్తారు. ఆ తర్వాత పెద్ద బెట్టింగులకు పూనుకోగానే ముంచి ఊరుకుం టారు. యాప్‌లే కాదు, సోషల్ మీడియాలో స్పాన్సర్స్ ప్రకటనలు విపరీతంగా ప్రసారం అవుతున్నాయి. రాష్ట్రపతి ముర్ము, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, సుధ, ముఖేష్ అంబానీలాంటి ప్రముఖులు చెబుతున్నట్టుగానే వీడియోలు ఫేక్‌వి వచ్చాయి. రూ.21వేలు ఇన్వెస్ట్‌చేస్తే నెల, రెండునెలల్లోనే పదిహేను లక్షలు సంపాదిం చవచ్చని దాని సారం. 'డబ్బులెవరికీ ఊరకనే రావు' అన ప్రకటన తప్పక గుర్తుకు రావాల్సిన అవసరం ఉంది. వీటిని అరికట్టడం ఎలాగో ప్రభుత్వం ఆలోచించాలి.

ఈ బెట్టింగ్ యాప్‌లు ప్రమోషన్లలో దేశంలోని ప్రముఖులతో పాటు సినీతారలు, ఆటగాళ్లూ పాల్గొంటున్నారు. భారతరత్న సచిన్ టెండూల్కర్, షారుఖ్‌ఖాన్, కోహ్లీలపైనా యాప్‌లు ప్రమోషన్ చేశారని ఫిర్యాదు చేశారు. మన తెలుగు సినీ తారలు బాలకృష్ణ, ప్రభాస్, గోపిచంద్, రానా, ప్రకాశ్‌రాజ్, విజరు దేవరకొండ, మంచు లక్ష్మి, శ్యామల, విష్ణుప్రియ ఇలా ఎన్నో పేర్లు బయటకి వచ్చాయి. ఫన్-88 యాప్ ద్వారా కోట్లాది రూపాయలు తరలించుకుపోయారని ఆరోపణలొచ్చాయి. ఈ మధ్య హైదరాబాద్ పోలీసులు సైబర్‌క్రైం విభాగం ఈ బెట్టింగ్ యాప్‌లపై తీవ్రంగా దాడులు చేసి కేసులు నమోదు చేశారు. ఇప్పటిదాకా 385 కేసులు పెట్టారు. ప్రమోటర్లను ప్రశ్నిస్తున్నారు. ఇంతెందుకు మన మెట్రోరైల్లోనే ఈ బెట్టింగ్ యాడ్స్ పెద్ద ఎత్తున దర్శనమిస్తున్నాయి. తొలగిస్తామని అధికారులు చెబుతున్నారు. 2017లో ప్రమోట్ యాడ్‌లో పాల్గొన్నానని, తర్వాత అది మోసమని తెలిసి రద్దు చేసుకున్నానని ప్రకాశ్‌రాజ్ ప్రకటించాడు. మిగతా ఎవరూ ఇంకా స్పందించలేదు. కొందరు మాత్రం తెలియక చేశామంటున్నారు. ప్రభుత్వం కూడా అసెంబ్లీలో ప్రకటన చేసింది. ఈ బెట్టింగ్ యాప్‌లపై కఠినంగా వ్యవహరిస్తామని, ప్రచారం కల్పించేవారినీ విచారిస్తామని తెలిపింది. ఇటీవలే మొదలైన ఐపిఎల్ క్రికెట్‌పైన కూడా బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. లక్షల రూపాయలు కోల్పోయిన ఓ యువకుడు మొన్న ఆత్మహత్య చేసుకున్నాడు. తక్కువ సమయంలోనే భారీ లాభాలిస్తామని డెయిరీఫామ్ నిర్వహిస్తున్నామని రూ.20కోట్లతో బిచాణా ఎత్తేసింది ఓ ఫేక్ సంస్థ. మల్టీ లెవల్ మార్కె టింగ్‌లో భాగంగా మొదట కొందరి పెట్టుబడులకు లాభాలందిస్తూ క్రమంగా అందరినీ మోసానికి గురిచేస్తున్నారు. ఈ ఆర్థిక సైబర్ నేరగాండ్ల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. డబ్బులపై ప్రజలకున్న ఆశను, ఆసరా చేసుకుని ఇలాంటి మోసాలకు పాల్పడటం ఈ మధ్యకాలంలో పెరిగింది. వీటికి తారలూ, ప్రముఖులు ప్రచారం చేయడం వల్ల ప్రజలింకా నమ్మకం పెంచుకుంటున్నారు. వీటి ఉచ్చులో పడకుండా ప్రజలు, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలి.

## మహాత్మా గాంధీ మునిమనవడికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

**రూ.1200 కోట్లతో సబర్మతి ఆశ్రమం అభివృద్ధి**

**సబర్మతి ఆశ్రమం ఆధునికీకరణను సవాల్ చేసిన తుషార్ గాంధీ**

**గుజరాత్ హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు**

**భావోద్వేగాలతో కాకుండా వాస్తవ దృష్టితో చూడాలని తుషార్ గాంధీకి సూచన**



సబర్మతి ఆశ్రమాన్ని ఆధునికీకరించాలనే గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ ప్రాజెక్టుతో ఆశ్రమం రూపురేఖలు మారిపోతాయని, ఆశ్రమ విశిష్టత దెబ్బతింటుందని తుషార్ గాంధీ ఆరోపించారు. అయితే, కోర్టు ఆయన వాదనలను తోసిపుచ్చింది. తుషార్ గాంధీ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం... పిటిషనర్ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, ప్రాజెక్టును నిలిపివేయడానికి తగిన కారణాలు లేవని అభిప్రాయపడింది. "ప్రస్తుత పరిస్థితుల్లో జోక్యం చేసుకోవడానికి మాకు ఎటువంటి సహేతుకత కనిపించడం లేదు" అని పేర్కొంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల సబర్మతి ఆశ్రమాన్ని రూ.1200 కోట్లతో అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనను గుజరాత్ హైకోర్టు గతంలో సమర్థించింది. దీనిని వ్యతిరేకిస్తూ తుషార్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. "మీరు మీ భావోద్వేగాలను ఈ అంశంతో ముడిపెట్టకూడదు. మనం ముందుకు సాగుతున్నాము, దేశం కూడా అభివృద్ధి చెందుతోంది. ఇలాంటి విషయాలను వేరే కోణంలో చూడాలి" అని కోర్టు తుషార్ గాంధీకి సూచించింది. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే తాము ఈ నిర్ణయానికి వచ్చామని, ఇందులో అభ్యంతరం చెప్పడానికి ఏమీ లేదని కోర్టు స్పష్టం చేసింది.

## గుజరాత్‌లో విషాదం...

**బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు...**

**18 మంది మృతి**

**బనస్కాంత జిల్లా దీసాలో ఘటన**

**మృతుల్లో మహిళలు, పిల్లలు**

**పేలుడు ధాటికి పూర్తిగా ధ్వంసమైన కర్మాగారం**

గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలోని దీసాలో ఒక బాణసంచా కర్మాగారంలో నేడు భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. పేలుడు ధాటికి కర్మాగారం పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పేలుడు జరిగిన సమయంలో కర్మాగారంలో 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.



ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. "దీసాలోని బాణసంచా కర్మాగారంలో జరిగిన ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, బాణసంచా నిల్వ చేసిన గిడ్డంగిలో బాయిలర్ పేలడం వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకూ సమానం

స్పష్టం చేశారు. అప్పులకు వడ్డీలు చెల్లించే బాధ్యత కూడా తనపై ఉందన్నారు. అయినా సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తామన్నారు.

**పేదరికం లేని సమాజమే లక్ష్యం**

"ఏప్రిల్ నుంచే పెంచిన పింఛన్లను లెక్కకట్టి అమలు చేస్తున్నాం, దివ్యాంగులకు ? 6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి ?33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు ?2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని లబ్ధిదారులు 93,300 మంది ఉన్నారు. మిగుల్చుకోవాలంటే నెలకు ?76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా ? 76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**వచ్చే నెల లో తల్లికి వందనం..**

తల్లికి వందనం మేలో ఇస్తామని, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం మంజూరు చేస్తామని సీఎం అన్నారు. ఇక నుంచి నాలుగు నెలలకి ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తాం.. రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇస్తాం.. మే, జూన్ లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకి 20 వేలు ఇస్తామని వెల్లడించారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారు అని సీఎం ప్రశంసలు కురిపించారు. ఇక, మనకంటే ధనికమైన రాష్ట్రం తెలంగాణలో మనకంటే తక్కువ పింఛన్ ఉందన్నారు.. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానో విమర్శించే వాళ్లు కళ్లుండి చూడాలన్నారు.

**అమరావతిని గాడిలో పెట్టాం**

అమరావతి రాజధాని ని గాడిలో పెట్టాం.. 3,4 సంవత్సరాల్లో అమరావతి కి పూర్వ వైభవాన్ని తీసుకువస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని స్పష్టం చేశారు.. విశాఖ ఉక్కుని దివాళా తీయించారని ఫైర్ అయ్యారు.. కానీ, విశాఖ ఉక్కుకి 11 వేల కోట్లు నిధులు తీసుకువచ్చాం.. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడింది.. విశాఖ కి రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు.. గతంలో రోడ్లు గుంతల మయంగా మారాయి.. హాస్పిటల్ కి వెళ్ళాలంటే రోడ్డుపైనే డెలివరీ అయ్యే పరిస్థితి ఉండేదన్నారు.. ఇక, ఈ నెలలోనే డీఎస్సీ పూర్తి చేసి స్కూల్స్ ప్రారంభం అయ్యే నాటికి కొత్త టీచర్లను నియమిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**కళ్లున్న వాళ్లకే తెలుస్తుంది**

సంక్షేమం ఇవ్వలేదనే వాళ్లు కళ్లు ఉంటే చూడాలి. మనసుంటే మాట్లాడాలి అన్నారు చంద్రబాబు. మీ దగ్గరకు ఎవరైనా వచ్చి అడిగితే మనం ఇచ్చే పింఛన్ల సంగతి చెప్పండి.. అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు భోజనం అందిస్తున్నాం.. అమరావతి రాజధాని వస్తే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి.. అమరావతిని మరో మూడేళ్లలో గాడికి పెడతాం.. అమరావతికి పూర్వవైభవం తెస్తాం.. నదుల అనుసంధానం చేయాలని పోలవరాన్ని గాడిలో పెడుతున్నాం.. వ్యవసాయం సజావుగా సాగుతుందన్నారు.. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అని పోరాడాం.. జనసేన, బీజేపీ నేతలతో కలసి మాట్లాడాం.. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడింది.. ఇలా పరిపాలన సమర్థవంతంగా చేస్తే ఏదైనా సాధ్యం అవుతుంది.. విశాఖ రైల్వే జోన్ వచ్చింది.. రోడ్లు మొత్తం బాగుచేసాం.. భవిష్యత్తులో రోడ్లు అద్దంలా చేస్తాం.. పిల్లల ఉద్యోగాల కోసం మెగా డీఎస్సీ.. స్కూల్ ఓపెన్ అయ్యే లోపు కొత్త టీచర్లను విధుల్లోకి తీసుకుంటాం.. చేనేత కార్మికులు, వడ్డెర, మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులు కోసం ఏం చేస్తే జీవితాలు బాగుపడతాయో ఆలోచన చేస్తున్నామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి, మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు ఆయనను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుంచే లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేశ్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుంచి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేశ్ అందజేయనున్నారు. ఆయన స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు. ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు. ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు-2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వనున్నారు. ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్ధిదారులకు, ఏప్రిల్ 12న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేశ్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనేతలు, నారా లోకేశ్ భారీ విజయానికి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

## ఏపీ,తెలంగాణకు వచ్చే 3 రోజులు వర్షాలు..

1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం ఏర్పడింది. దక్షిణ ఛత్తీస్గఢ్ నుండి విదర్భ, మరత్వాడ సమీప ప్రాంతంలోని ఆవర్తనం మీదుగా మధ్య మహారాష్ట్ర వరకు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది.దీని ప్రభావంతో ఇవాళ(మంగళవారం) తెలంగాణలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏప్రిల్ 1 నుండి వచ్చే మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.

**తెలంగాణలో వర్షాలు**

మంగళవారం తెలంగాణలోని నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా,అదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. అలాగే ఇవాళ(ఏప్రిల్ 1) గరిష్టంగా నిజామాబాద్ లో 41.2 కనిష్టంగా హనుమకొండ లో 35.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. నిన్న(సోమవారం) తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, భద్రాచలం, రామగుండం, హైదరాబాద్, ఖమ్మం, రామగుండం, మహబూబ్ నగర్, హైదరాబాద్, ఖమ్మం, నల్లగొండ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయ్యాయి.

**ఏపీలో వర్షాలు**

మంగళవారం ఏపీలోని 26 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శ్రీకాకుళం జిల్లా-6, విజయనగరం జిల్లా-6, పార్వతీపురంమన్యం జిల్లా-10, అల్లూరి సీతారామరాజు జిల్లా-3, తూర్పుగోదావరి కోరుకొండ మండలాల్లో వడగాలుల ప్రభావం పడే అవకాశముందని తెలిపింది. రేపు(బుధవారం) 28 మండలాల్లో వడగాలులు వీచేందుకు ఛాన్స్ ఉంది.

**అధిక ఉష్ణోగ్రతలు**

ఎల్లుండి(గురువారం) రాయలసీమ, శుక్రవారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని చెప్పింది. నిన్న(సోమవారం) నంద్యాల(%ణ%) గోస్పాడులో 40.3ళీ%జ%, కర్నూలు(%ణ%) కమ్మరచేడులో 40.2ళీ%జ%, అనంతపురం(%ణ%) నాగసముద్రంలో 40ళీ%జ%, వైఎస్సార్(%ణ%) గోటూరులో 39.9ళీ%జ%, అనకాపల్లి(%ణ%) రావికమతంలో 39.7ళీ%జ%, మన్యం(%ణ%) జియ్యమ్మవలసలో 39.6ళీ%జ% చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై వైరల్ అవుతున్న సీసీ కెమెరా ఫుటేజ్

పల్లం ప్రాంతంలోకి జారిపడటంతో%శా%ప్రవీణ్ కుమార్ తలకు గాయాలై చనిపోయి ఉంటారని పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. "ప్రవీణ్ కుమార్ సన్నిహితులు, కుటుంబ సభ్యులు, క్రైస్తవ సంఘాలు ఆయన మృతిపై తమకు అనుమానాలున్నాయని చెప్పడంతో%శా%అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశాం." అని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ చెప్పారు.

**12 చోట్ల సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలించాం**

"హైదరాబాద్ నుంచి ఆయన బయలుదేరిన తర్వాత మొట్టమొదట చౌటుప్పల్ టోల్ గేట్ వద్ద తొలి సీసీ టీవీ ఫుటేజ్ మధ్యాహ్నం 01.29 గం.లకు నమోదైంది. దాన్ని సేకరించాం. అక్కడి నుంచి ఆయన మరణించిన ప్రదేశం 381 కిలోమీటర్లు ఉంది. దాని తర్వాత ఆయన కనిపించిన మరో 12 చోట్ల సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలించాం. చివరిదైన నయారా పెట్రోల్ బంక్ వద్ద ఫుటేజ్‌లో ఆయన వాహనం జాతీయ రహదారి పల్లపు ప్రాంతంలో పడినట్లు, ఆ సమయంలో అక్కడ దుమ్మురేగినట్లు కనిపిస్తోంది" అని ఐజీ అశోక్ కుమార్ చెప్పారు.

# రాజకీయాలు నాకు ఫుల్‌టైమ్ జాబ్ కాదు: యోగి ఆదిత్యనాథ్



యూపీ : ప్రధాని నరేంద్ర మోదీ వారసత్వం గురించి మహారాష్ట్ర అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన రాజకీయ జీవితంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. పార్టీ నన్ను యూపీ ప్రజల కోసం నియమించింది. అందుకే రాష్ట్రాభివృద్ధి కోసం పని చేస్తున్నాను. ఇక పాలిటిక్స్ నాకు ఫుల్‌టైమ్ జాబ్ కాదు. వాస్తవానికి నేను ఒక యోగిని' అని ఆయన పేర్కొన్నారు.

ప్రతి పనికి ఒక కాలపరిమితి ఉంటుందని.. అదే విధంగా తన రాజకీయ జీవితానికి కూడా పరిమితి ఉంటుందని అన్నారు. జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా హైకమాండ్‌తో తనకు విభేదాలు ఉన్నాయని వస్తున్న వార్తలను యోగి ఖండించారు. తనకు పార్టీ ఇచ్చిన అవకాశం వల్లే ఇక్కడ కూర్చున్నానని.. పార్టీ పెద్దలతో విభేదాలు ఉంటే ముఖ్యమంత్రి స్థానంలో కొనసాగేవాడిని కాదని అన్నారు. ఎవరో ఒకరు తప్పుడు ప్రచారాలు చేస్తూనే ఉంటారని.. వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు.

ఆదివారం నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించడంపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. దేశ రాజకీయ నాయకత్వంలో ఆరెస్సెస్ మార్పు కోరుకొంటోందని, మోదీ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని అన్నారు. ఆయన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. ఈ నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి: అమిత్‌షా



దిల్లీ: ఛత్తీస్‌గఢ్ అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య తరచూ ఎదురు కాల్పుల ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనల్లో పలువురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతుండగా..మరికొందరు ప్రభుత్వానికి లొంగిపోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు పరిమితమైనట్లు పేర్కొన్నారు. దీంతో మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా పెకిలించివేస్తామని పునరుద్ఘాటించారు.

హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. నివేదికల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా భద్రతా దళాలు చేపడుతున్న వరుస దాడుల వల్ల ఇవి 6కు చేరాయి.

బస్తర్ ప్రాంతంలో సోమవారం భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందింది. తాజా ఘటనతో కలిపి ఈ ఏడాది ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో 135 మంది మావోయిస్టులు భద్రతా సిబ్బంది కాల్పుల్లో చనిపోయారు. ఇందులో 119 మంది ఒక్క బస్తర్ డివిజన్‌లోనే మరణించినట్లు అధికారులు తెలిపారు. గత శనివారం సుక్మా, బీజాపుర్‌లో జరిగిన రెండు ఘటనల్లో 18 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరో వైపు సోమవారం 50మంది మావోయిస్టులు తాము లొంగిపోతున్నట్లు ప్రకటించారు.

# భారత ఆర్థిక వృద్ధిని మెచ్చిన చైనా..



**చైనా : సరిహద్దు విషయంలో భారత్-చైనా మధ్య వివాదం కొనసాగుతున్న వేళ.. బీజింగ్ నుంచి సానుకూల వ్యాఖ్యలు వెలువడ్డాయి. భారత ఆర్థిక వృద్ధిని పొరుగు దేశం కొనియాడింది. అద్భుతం, అమోఘం అంటూ ప్రశంసించింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసింది. భారత్-చైనా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కోల్‌కతాలో ఓ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో చైనా కాన్సుల్ జనరల్ జువీ పాల్గొని ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'హిందీ చినీ భాయ్ భాయ్' అంటూ భారత్ సాధించిన విజయాలను ప్రస్తావించారు.**

గతంలోనూ భారత్ ఆర్థిక వృద్ధిని చైనా అధికార పత్రిక గ్లోబల్ టైమ్స్ ప్రశంసించిన సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ నేతృత్వంలో భారతదేశం వ్యూహాత్మకంగా ఎదుగుతోందని, ప్రపంచవేదికపై క్రియాశీలంగా మారిందని కొనియాడింది. ఈ మేరకు 'భారత్ నరేటివ్' పేరుతో కథనం ప్రచురించింది. ఇందులో బలమైన ఆర్థిక వృద్ధి, అంతర్జాతీయ సంబంధాలు, చైనాతో వైఖరిలో మార్పు తదితర అంశాలను ప్రస్తావించింది. గతంలో చైనాతో వాణిజ్య సమతుల్యత లోపించినప్పుడు ఆ దేశం ఎలాంటి చర్యలు తీసుకుంటుందా?అని భారత్ ఆలోచించేదని, కానీ, ప్రస్తుతం ఆ పరిస్థితి మారిందని పేర్కొంది. రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో ప్రజాస్వామ్య ఏకాభిప్రాయం ఉండాలని చెప్పే స్థాయి నుంచి భారతీయతను వివరిస్తూ దానిని హైలైట్ చేసే స్థాయికి చేరుకుందని గ్లోబల్ టైమ్స్ తెలిపింది. భారత విదేశాంగ విధానాన్ని కూడా చైనా మీడియా ప్రశంసించింది. నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమెరికా, జపాన్, రష్యా తదితర దేశాలతో పాటు కీలక ప్రాంతీయ కూటములతో సంబంధాలు మెరుగుపడ్డాయని, భారత్ అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ఇది కూడా కారణమని పేర్కొంది. తనని తాను ప్రపంచ శక్తిగా పరిగణించుకుంటున్న ఇండియా.. గత పదేళ్లలో వ్యూహాత్మకంగా ఎదిగిందని పేర్కొంది. అంతర్జాతీయ సంబంధాల చరిత్రలో ఇలాంటి మార్పు చాలా అరుదుగా కనిపిస్తుందని, బలమైన శక్తిగా ఎదుగుతున్న

# మీ ఎమోషన్స్ ఇక్కడొద్దు

## గాంధీ మునిమనవడి పిటిషన్ కొట్టివేత



**దిల్లీ:** సబర్మతి ఆశ్రమం ఆధునికీకరణ అంశంపై మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని భావోద్వేగాలతో ముడిపెట్టొద్దని సూచించింది. ఇంతకీ విషయం ఏంటంటే..?

గుజరాత్ అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమాన్ని రూ.1200కోట్లతో ఆధునికీకరించాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానిని 2022లో గుజరాత్ హైకోర్టు సమర్థించింది. అయితే తుషార్ గాంధీ ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్ ప్రభుత్వ ప్రతిపాదిత ప్రాజెక్టు ఆశ్రమం టోపోగ్రఫీ మారిపోతుందని.. నైతికత దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఈ పిటిషన్ విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. "మీ భావోద్వేగాలను ఈ అంశంతో ముడిపెట్టవద్దు. మనం ముందుకు వెళ్తున్నాం. ఈ దేశం ముందుకు వెళ్తోంది. ఇలాంటి అంశాలను ఇతర కోణాల్లో చూడాలి" అని కోర్టు ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. తాము అన్ని అంశాలను పరిశీలించామని,

# బాణసంచా కర్మాగారంలో పేలుడు..

## 18కి చేరిన మృతులు



బనస్కంతా: గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బనస్కంతా జిల్లాలోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 18కి పెరగ్గా.. ఐదుగురికి గాయాలైనట్లు పోలీసులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు తెలుస్తోంది.

దీసా పారిశ్రామిక ప్రాంతంలోని ఓ కర్మాగారంలో మంగళవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పేలుడు ధాటికి ఫ్యాక్టరీ పైకప్పు కూలిపోయింది. దీంతో పలువురు కార్మికులు, వారి కుటుంబసభ్యులు కూడా చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం గాలిస్తున్నారు. కొందరిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫ్యాక్టరీ యజమాని ప్రస్తుతం పరారీలో ఉన్నారని, అతడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# కశ్మీర్‌కు తొలి వందేభారత్ రైలు

## 19న ప్రారంభించనున్న మోదీ

### 38 సొరంగాలు.. 927 వంతెనలు దాటుతూ ప్రయాణం



**జమ్మూ: కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వందేభారత్ రైలు సేవలు కశ్మీర్‌లోయలో తొలిసారి అందుబాటులోకి రానున్నాయి. ఈనెల 19న ఈ రైలు కట్రా నుంచి కశ్మీర్‌కు పరుగులు తీయనుంది. ఉధంపుర్-శ్రీనగర్-బారాముల్లా మధ్య 272 కి.మీ. మేర ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన రైల్వే అనుసంధాన ప్రాజెక్టు పూర్తయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనను ఆయన సందర్శించి, ప్రారంభిస్తారని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ సోమవారం వెల్లడించారు.**

జమ్మూ రైల్వేస్టేషన్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నందున జమ్మూ-కట్రా-శ్రీనగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ తొలుత కట్రా నుంచి ప్రారంభం కానుంది. కశ్మీర్‌ను రైళ్లతో అనుసంధానించే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు 1997లోనే ప్రారంభమయింది. ఈ ప్రాజెక్టులో 38 సొరంగాలు ఉన్నాయి. వీటి మొత్తం పొడవు 119 కి.మీ. కాగా 12.75 కి.మీ. ఉండే టీ-49.. దేశంలోనే అత్యంత పొడవైన రవాణా సొరంగం. ఈ ప్రాజెక్టులో 927 వంతెనలు ఉన్నాయి. వీటిలో చినాబ్ నదిపై నిర్మించిన వంతెన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైంది. ఈ మార్గంలో వంతెనలన్నింటి పొడవు కలిపి 13 కి.మీ.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

బుధవారం 02 ఏప్రిల్ 2025

## అమలాపురం డిపో నుండి జీడిమెట్లకు నూతన సూపర్ లగ్జరీ సర్వీసు



**అమలాపురం, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
:ప్రస్తుతం అమలాపురం డిపో నుండి హైదరాబాద్ వెళ్ళుట కొరకు ఇసిఐఎల్, బిహెచ్ఇఎల్, శంషాబాదు ఎయిర్ పోర్టుకు బస్సు సౌకర్యం ఉన్నది. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని అమలాపురం డిపో నుండి జీడిమెట్లకు (వయా రావులపాలెం, విజయవాడ, లక్డీకపూల్, అమీర్ పేట, ఎస్ ఆర్ నగర్, బాలానగర్, చింతల్ ) మీదుగా సూపర్ లగ్జరీ బస్సు ఈ నెల 4వ తేదీ నుండి ప్రారంభిస్తున్నారు. ఈ సర్వీసు ప్రతిరోజు అమలాపురం నుండి సాయంత్రం 6 గంటలకు బయలుదేరి జీడిమెట్ల వెళ్ళిన పిదప, జీడిమెట్ల నుండి రాత్రి 8.15 గంటలకు బయలుదేరి అమలాపురం వచ్చును. కావున ప్రయాణికులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవలసినదిగా అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి తెలిపారు.

## సెంట్రల్ డెల్టాకు గుండెకాయ లొల్ల లాకుల సిస్టమ్.

**-వాటి ఆధునికీకరణకు అందరూ కృషి చేయాలి.**

**-నియోజకవర్గ డిస్టిబ్యూటరీ, సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే బండారు**


**-సమావేశంలో పాల్గొన్న డీసీ చైర్మన్ గుబ్బల, వైస్ చైర్మన్ కరుటూరి, ఇరిగేషన్ అధికారులు, కమిటీల చైర్మెన్ లు.**



**ఆత్రేయపురం, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
సెంట్రల్ డెల్టాకు సాగునీరు అందించడంలో ఆనాడు అపర భగీరథుడు కాటన్ మహాశయుడు నిర్మించిన లొల్ల లాకుల సిస్టమ్ గుండెకాయ లాంటిదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన వాటర్ డిస్టిబ్యూటరీ, సాగునీటి సంఘాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి లేని మన జిల్లా వాసులంతా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని అన్నారు. సాగునీటిపై ఆధారపడి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధానమైన లొల్ల లాకుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సంబంధిత శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ను ప్రత్యేకంగా కోరడం జరిగిందని, మన జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు. తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని అలాగే రైతాంగం పై ఆధార పడిన అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు. అలాగే మరో ప్రక్కన టూరిజంకు అనువుగా ఉన్న ప్రాంతాలు మన కోనసీమలో చాలా ఉన్నాయని ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రిని ఆయా శాఖ మంత్రిని కోరడం జరిగిందని అందుకు అనుగుణంగా అడుగులు కూడా పడుతున్నాయని వివరించారు. ఈ అభివృద్ధి కోసం నా వంతు సంపూర్ణ కృషి చేస్తానని అలాగే రైతుల సమస్యల పట్ల కమిటీల చైర్మెన్ లు పని చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు. జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, గోదావరి సెంట్రల్ డెల్టా చైర్మెన్ గుబ్బల శ్రీనివాస్, వైస్ చైర్మెన్ కరుటూరి నరసింహారావు, ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇటీవల కొత్తపేట నియోజకవర్గంలో చైర్మెన్ లుగా ఎన్నికైన అందరినీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాయిదావేసే ప్రభుత్వం కాదు ఠంచనుగా పెన్షన్ ఇచ్చే కూటమి ప్రభుత్వం.

**లొల్ల గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు.**



**ఆత్రేయపురం, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
వృద్ధులకు, వితంతువులకు ఇచ్చే ఫేంక్షన్ ప్రతి నెలా ఒకటవ తేదీన ప్రారంభించాల్సి ఉండగా గత జగన్ ప్రభుత్వం సాకులతో వాయిదాలు వేసిన దాఖలాలు ఉన్నాయని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాకులు కాకుండా ఠంచనుగా పెన్షన్లు ఇస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలా సాకులు చెప్పడం లేదని ఒకటవ తేదీన సెలవు రోజు వస్తే ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే ఈ నెలకు బ్యాంకులకు వరుసగా సెలవులు రావడంతో ఒకటవ తేదీన పెన్షన్ల పంపిణీ కి అడ్డు లేకుండా 29 వ తేదీనే పెన్షన్ల సొమ్మును ఆయా అధికారులకు అందించారని గుర్తుచేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని చెప్పారు. తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేస్తోందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాయల జగన్నాధం, లొల్ల రామం, కల్లూరి పుత్ర సాయిరాం, మెడిద సత్తిపండు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు.. పొలమూరి బాలకృష్ణ

**నేడు పోలమూరు బాలకృష్ణ జయంతి**

కుమారి కుముద్ బెన్ జోషి. సుశీల్ కుమార్ షిండే చే ప్రారంబించారు రెండు అంగన్వాడీ స్కూల్ భవనాలు నిర్మాణం. సొంత స్థలం ఇచ్చి ప్రజలకోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయించి స్పీకర్ బాలయోగి చే ప్రారంభించినారు. గ్రామంలో సీసీ రోడ్లు వేయించారు. గ్రామంలో మూడు కాలనీలు ఇప్పించారు.అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గా పనిచేశారు మిత్రపక్షాల బి జె పి. సిపిఐ. సిపిఎం.జనతా పార్టీలు బలపర్చిన రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అల్లవరం అసెంబ్లీ నియోజకవర్గంలో బై ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 1981లోపోటీ చేసారు ప్రచారానికి. ఇప్పుడు ఉపరాష్ట్రపతిగా చేసిన వెంకన్ననాయుడు. మధుదండావతే. ప్రముఖ బి సి నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న. లాంటి ఉద్దండనాయకులు బాలకృష్ణ తరుపున ప్రచారం చేస్తే బై ఎన్నికలు కావడం వలన అప్పటి ముఖ్యమంత్రి అంజయ్య కాంగ్రెస్ ఓటమి చెందుతుందని తలచి బాలకృష్ణ తో మంతనాలు జరిపి మా అభ్యర్థిని తగ్గిస్తాము మిమ్మల్ని ఎకగ్రీవంగా గెలిపించి మంత్రిని చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి కోరినా నాకు పదవులు కన్నా అంబేద్కర్ ఆశయాలు ముఖ్యమని నిర్వద్ధంగా తిరస్కరించిన గొప్ప నాయకుడు బాలకృష్ణ. కాంగ్రెస్ ప్రలోబాలతో స్వల్ప మెజార్టీ తో సుమారు పది హేను వందల ఓట్ల తేడాతో బాలకృష్ణ ని ఓడించారు అనంతరం టీడీపీ ని స్థాపించాక ఎన్టీఆర్ టీడీపీ లో చేరమని సీనియర్ నాయకులు కాబట్టి అల్లవరం ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మంత్రి పదవి ఇస్తానని ఎన్ టీ ఆర్ స్వయంగా మాట్లాడినా సుతిమెత్తగా తిరస్కించారు పదవులు కోసం ఆశ పడకుండా అంబేద్కర్ సిద్దాంతాలకు కట్టుపడి ప్రజా సేవకు అంకితం ఐయ్యి పనిచేసిన గొప్ప నిజాయితీగల నాయకులు బాలకృష్ణ. ముఖ్యమంత్రులు అంజయ్య. కోట్ల విజయ బాస్కరెడ్డి. జనార్ధన్ రెడ్డి. ఎన్ టీ ఆర్ చేతులు మీదగా " ఉత్తమ సర్పంచ్ అవార్డులు పొందారు బాలకృష్ణ గవర్నర్ కుమారి కుముద్ బెన్ జోషి చేతులు మీదగా ఉత్తమ ఆదర్శ సర్పంచ్ అవార్డు. గవర్నర్ సుశీల్ కుమార్ షిండే చేతులు మీదగా దళితరత్న అవార్డు. కేరళ గవర్నర్ ఆర్ ఎస్ గావాయి చే సేవా ప్రపూర్ణ అవార్డులు పొందిన ఎకైక నాయకుడు బాలకృష్ణ. పేద ప్రజల కోసం ప్రభుత్వం సహకారంతో పిల్లలు కోసం ప్రభుత్వ హాస్టల్స్ శాసనసభ్యులు. పార్లమెంట్ సభ్యులు సహాకారం ఏర్పాటు చేయించారు. సుమారు ఐదు వందల అంబేద్కర్ వారి విగ్రహాలు బాలకృష్ణ చేతులు మీద ప్రారంభింప చేసినారు. 1964 నుండి 1995 వరకు ముప్పై వక్క సంత్సరాలు కంటిన్యూగా సాకుర్రు జనరల్ పంచాయతీ సర్పంచ్ చేసిన ప్రజానాయకుడు బాలకృష్ణ. 1995 తరువాత సుమారు ఎనిమిది సంత్సరాలు కోపరేటివ్ సోసైటీ అధ్యక్షులు గా జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ గా పనిచేసి అనేకమంది కౌలు రైతులుకు ఋణాలు ఇప్పించారు.బాలకృష్ణ దళితులకు ఆదర్స మైన సేవలు సేసినందుకు అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అమలాపురం మండలం ఈథరపల్లి లో ఆయన పేరున "" పొలమూరి బాలకృష్ణ భవన్ " నిర్మాణం చేయించారు




# నాటక రంగానికి ప్రోత్సాహం అవసరం

**25 ఏళ్ళుగా సి.ఆర్.సి కృషి అభినందనీయం**

**-ఎమ్మెల్యే సత్యానందరావు**

**-ఘనంగా సి.ఆర్.సి ఉగాది నాటికల పోటీలు ప్రారంభం.**



**రావులపాలెం ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
వాస్తవాలకు అద్దం పట్టేవే నాటికలని, నాటక రంగానికి ప్రోత్సాహం అవసరం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఉగాది సందర్భంగా రావులపాలెం సి.ఆర్.సి కాటన్ కళా పరిషత్ ఆధ్వర్యంలో 25వ రాష్ట్ర స్థాయి ఆహ్వాన నాటికల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సి.ఆర్.సి ఆడిటోరియంలో ఈ పోటీలను సి.ఆర్.సి గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే సత్యానందరావు, కాటన్ కళా పరిషత్ గౌరవ అధ్యక్షుడు, సినీ నటుడు తనికెళ్ల భరణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అలాగే సి.ఆర్.సి, సి.ఆర్.సి ఓల్డేజ్ హెూం నూతన కార్యవర్గ సభ్యులతో ఎమ్మెల్యే సత్యానందరావు ప్రమాణ స్వీకారం చేయించారు. సి.ఆర్.సి అధ్యక్షుడిగా తాడి నాగ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నల్లమిల్లి వీర రాఘవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా చిన్నం తేజారెడ్డి, కోశాధికారిగా కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా దండు వెంకట సూర్యనారాయణ రాజు, పది మంది డైరెక్టర్లు, ఓల్డేజ్ హెూం అధ్యక్షుడిగా వేగిశ్న రామరాజు, ప్రధాన కార్యదర్శిగా గొలుగూరి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడిగా నందం వీర వెంకట సత్యనారాయణ తదితరులు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ 1994లి తాను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు సి.ఆర్.సి ప్రారంభించారని, నేడు ఇంత అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందని అన్నారు. నాటక రంగం కనుమరుగు అవుతున్న సమయంలో దానికి జీవం పోస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురంలో చెన్న మల్లేశ్వర కళా పరిషత్, పంతం పద్మనాభం కళా పరిషత్, అనపర్తి నల్లమిల్లి మూలారెడ్డి, జ్యోతుల కళా పరిషత్ నాటక రంగానికి ప్రోత్సాహం అందించేవన్నారు. అయితే ఆ పరిషత్ లు కాలక్రమంలో కనుమరుగైనా రావులపాలెం సి.ఆర్.సి మాత్రం గత 25 ఏళ్ళుగా కాటన్ కళా పరిషత్ పేరుతో నాటిక పోటీలను నిరాటంకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సి.ఆర్.సి రూపశిల్పి డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి సారధ్యంలో ఏ కార్యక్రమం తలపెట్టినా నిర్విరామంగా కొనసాగుతోందన్నారు. చిన్న పాకలో ఒకనాడు నాటిక పోటీలు జరిగేవని, నేడు ఏసి ఆడిటోరియంలో పోటీలు జరిగే స్థాయికి రావడం వెనుక సి.ఆర్.సి సభ్యుల కృషి ఎంతో ఉందన్నారు. టెక్నాలజీ పెరిగిందని, టీవి, సినిమా, సోషల్ మీడియా ఎంతగానో విస్తృతం అయినా నేటికీ రంగస్థలంపై వేసే నాటికలకు ఆదరణ ఉండడం సి.ఆర్.సి వంటి సంస్థల కృషి కారణం అన్నారు. వాస్తవాలకు అద్దం పట్టేవే నాటికలని అన్నారు. ఇటీవల అమరావతిలో శాసనసభ సమావేశాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కొందరు శాసనసభ్యులు ప్రదర్శించిన నాటికలు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహా అందరినీ ఆకట్టుకున్నాయని, నాటక రంగానికి ఇప్పటికీ ఆదరణ తగ్గలేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. సామాజిక సేవలో సి.ఆర్.సి ఎంతో ముందంజలో ఉందని, భవిష్యత్తులో కొత్త కార్యవర్గం ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని, తనవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్ల యజుర్వేదం, టీటీడీ వేద పండితుడు బ్రహ్మశ్రీ ఆరాధ్యుల అప్పన్న సోమయాజులుకు వేద పండిత సత్కారం చేసారు. అలాగే ప్రతి ఏటా తనికెళ్ళ భరణి అందజేసే కాటన్ కళా పురస్కారాన్ని తెలంగాణకు చెందిన సీనియర్ మేకప్ ఆర్టిస్ట్ అడివి శంకర్రావుకు అందజేసి సత్కరించారు. అలాగే డాక్టర్ చింతా గిరిబాలకు సి.ఆర్.సి ఉగాది పురస్కారం అందజేశారు. అదేవిధంగా పంచాంగ శ్రవణం నిర్వహించిన టీటీడీ వేద పండితుడు పెదసనగంటి సీతారామమూర్తి శర్మ అవధానిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.సి రూపశిల్పి డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి, జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్, సినీ నటులు గౌతంరాజు, గుండు సుదర్శన్, జోగి నాయుడు, జెన్నీ, పలివెల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల సంతృప్తే కొలమానంగా ఫించన్లు పంపిణీ చేయాలి

**జిల్లా ఇన్చార్జి అధికారి రవి సుభాష్**

**అమలాపురం, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
అవినీతికి, అక్రమాలకు తావు లేకుండా ప్రజా సంతృప్తే కొల మానంగా నిరంతర పర్యవేక్షణతో సామాజిక భద్రతా పింఛన్లు సజావుగా పంపిణీ చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి అధికారి పటాన్ శెట్టి రవి శుభాష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమలాపురం రూరల్ మండల పరిధిలోని సవరప్పాలెం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఉద్యోగులు చేస్తున్న సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ తీరును, ఫేషియల్ యాప్ లో నమోదు ప్రక్రియలను ఆయన తనిఖీ చేసారు. లబ్ధిదారులతో మాట్లాడారు. పంపిణీ పరంగా గుర్తించిన చిన్న చిన్న లోపాలపై పలు సూచనలతో సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో నూటికి నూరు శాతం నాణ్యత కనిపించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందేలా కార్యక్రమాలను అమలు చేయడంపై అన్ని స్థాయిల్లో ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. సంతృప్తే కొలమానంగా వివిధ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తూ ఐ.వి.ఆర్.ఎస్ తదితర విధానాల ద్వారా లబ్ధిదారుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా జిల్లాలకు గ్రేడ్లు ఇవ్వడం





జరుగుతుందన్నారు జిల్లా వ్యాప్తంగా 2,35,887 మంది పింఛనుదారులు ఉన్నారని వీరికి రూ. 100.90 కోట్ల మేర నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేసి పింఛన్ల పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటి వద్ద పింఛన్ల మొత్తాన్ని అందించేలా చూడాలన్నారు. మొదటి రోజు వివిధ కారణాల మూలంగా ఎవరైనా మిగిలి ఉంటే రెండో రోజు ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి ఎక్కువ దూరంలో పింఛన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్టీఆర్ భరోసా మొబైల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. సమాజంలో పేద, బలహీన వర్గాలు, వృద్ధులు, వికలాంగుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం ఇంటి వద్ద పింఛన్ అందించాలని సంకల్పించిందన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్ ఇవ్వాలని ఉద్దేశ్యంతో జియో టాగింగ్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. దీని వల్ల లబ్ధిదారులకు పింఛన్ సొమ్ములు త్వరగా అందించడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్ర సంక్షిప్త సందేశాన్ని ముందుగా వినిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాయినాథ జై చంద్ర గాంధీ, ఎంపీడీవో వి.బాబ్జి రాజు డీపీఎం అన్నపూర్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పరిశ్రమల స్థాపనకు
# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు దృష్టి సారించాలి...
## జిల్లా అభివృద్ధి ప్రత్యేక అధికారి ఎ.సూర్యకుమారి



భీమవరం, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జిల్లాలో సాంకేతిక ఆధారిత పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు దృష్టి సారించాలని పశ్చిమగోదావరి జిల్లా అభివృద్ధి ప్రత్యేక అధికారి ఎ.సూర్యకుమారి తెలిపారు. మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖలు ప్రభుత్వ కార్యదర్శి మరియు పశ్చిమగోదావరి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియామకం కాబడి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన ఎ.సూర్యకుమారి కి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సమావేశంలో జిల్లా కలెక్టర్ తో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన పారిశ్రామిక వేత్తల నుండి జిల్లా ప్రత్యేక అధికారి వారు నిర్వహిస్తున్న ఉత్పత్తి యూనిట్లు, ముడి సరుకుల సేకరణ, మార్కెటింగ్, బాంకు రుణాలు మంజూరు, పరిశ్రమల నిర్వహణలో ఎదుర్కొంటున్న తదితర విషయాలను అడిగితెలుసుకున్నారు. పారిశ్రామికవేత్తలు ఎస్.దిలీప్ కుమార్( కోకోనట్ క్లస్టర్), వెంకటేశ్వరరావు (మష్రుఉమ్ పౌడర్ ),హరీష్ (చాక్లెట్ తయారీ), వంశి (సివిడ్), డాక్టర్ బాబు( ప్లాస్టిక్ చిప్స్), దుర్గారావు (ప్లాస్టిక్ వేస్ట్ నుండి పివిసి పైప్స్ తయారీ), చైతన్య (ఆమోన్గ్స పికిల్స్), వాసు (ప్రింటింగ్ క్లస్టర్), పాండు (ఫర్నిచర్ క్లస్టర్) , నారాయణ రావు ప్రోగ్రెసివ్ ఫార్మర్ సమావేశంలో సంబంధిత తయారీ ఉత్పత్తుల గురించి గురించి జిల్లా ప్రత్యేక అధికారికి వివరించారు. సమావేశం దృష్టికి తీసుకువచ్చిన విషయాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించి కార్యాచరణను రూపొందించి అమలు చేస్తానని జిల్లా యంత్రాంగం తరపున హామీ ఇచ్చారు. ప్రతినెల జిల్లా కలెక్టర్ తో కలిసి సమావేశం నిర్వహిస్తామన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తులు తయారీలో పోటీ పడాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు యూనిట్ స్థాపనకు అనుమతులు, బ్యాంకు రుణాలు మంజూరులో అధికారులు తమ వంతు సహకారం అందించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర, పి-4 కార్యక్రమాల అమలుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రతి జిల్లాకు లక్ష్యాలునిర్దేశించారని, లక్ష్యసాధనకు అందరు సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వచ్ఛంద్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాలను సమగ్ర అభివృద్ధి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని సంక్షేమ పథకాలు అమలుతో సహ అన్ని అంశాల పర్యవేక్షణకు నియమించడం జరిగిందని, మన జిల్లాకు మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖలు ప్రభుత్వ కార్యదర్శి ఎ.సూర్య కుమారుని నియమించడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం వారి పర్యవేక్షణ, సూచనలు, సలహాలతో జిల్లా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా అభివృద్ధిలో పారిశ్రామిక అభివృద్ధి ఎంతో ముఖ్యమని, మంచి యూనిట్లు నెలకొల్పడానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ యు. మంగపతి రావు, డిఆర్డిఏ పి.డి ఎం.ఎస్.ఎస్ వేణుగోపాల్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జడ్. వెంకటేశ్వరరావు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మిడ్వామా, డ్వామా పి.డి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆర్.దేవానంద కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.మురళీకృష్ణ, వివిధ శాఖల అధికారులు, పారిశ్రామికవేత్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ప్రత్యేక అధికారి,కలెక్టర్




భీమవరం, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మంగళవారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మరియు పశ్చిమ గోదావరి జిల్లా ప్రత్యేక ఆఫీసర్ ఎ.సూర్యకుమారి దర్శించుకున్నారు.వీరికి ఆలయ అర్చకులు ఎమ్. రమణ శర్మ పూజలు నిర్వహించి ప్రసాదాలు,అమ్మవారి చిత్రం అందచేసినారు.వారితో పాటుగా ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ఉన్నారు.

## సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్టు నూతన రికార్డు

విశాఖపట్నం ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



విశాఖపట్నం పోర్టు అథారిటీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 82.62 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్‌తో మరో కీలక మైలురాయిని సాధించింది. గత ఆర్థిక సంవత్సరం సాధించిన 81.09 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణాను అధిగమించి ఈ నూతన రికార్డును నెలకొల్పింది. తద్వారా సరుకు రవాణాలో దేశంలో మేజర్ పోర్టు లో తన ప్రత్యేకతను నిలుపుకుంది. ప్రపంచ వాణిజ్య రంగంలో మార్పులు, మౌలిక వసతులలో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, పోర్టు తన ప్రత్యేకతను కొనసాగించింది. ప్రత్యామ్నాయ సరుకులపై దృష్టి, ఆధునీకృత మౌలిక సదుపాయాలు, వాణిజ్య భాగస్వాములతో సమన్వయం వంటి వ్యూహాత్మక చర్యల కారణంగా పోర్టు పనితీరు మరింత మెరుగైంది. ముఖ్యమైన కార్గో విభాగాలైన క్రూడ్ %౿% పీఓఎల్ మ్యాంగనీస్ ఓర్, బాక్సైట్, రైస్, మరియు జనరల్ కార్గోలో అధిక వృద్ధిని నమోదు చేయడం ద్వారా, తూర్పు తీరంలోని ప్రధాన గేట్‌వేగా విశాఖ పోర్టు తన స్థాయిని మరింత బలోపేతం చేసుకుంది. పోర్టు చైర్‌పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు ఈ విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, పోర్టు ఉద్యోగులు , టెర్మినల్ ఆపరేటర్లు, స్టేక్‌హోల్డర్లు, మరియు వాణిజ్య సముదాయానికి అభినందనలు తెలిపారు. "ఈ రికార్డు కార్గో హ్యాండ్లింగ్ మా సిబ్బంది అంకిత భావానికి, సమర్థవంతమైన వ్యూహాలకు, మరియు స్టేక్‌హోల్డర్ల మద్దతుకు నిదర్శనమని అన్నారు. మేము మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటలైజేషన్, మరియు గ్రీన్ పోర్ట్ పనితీరును మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తాము" అని ఆయన పేర్కొన్నారు. పోర్టు ప్రస్తుతం ఇన్నర్ ఛానెల్ లోతు పెంపు, పీపీపీ మోడల్‌లో బెర్త్‌ల మెకానైజేషన్, రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధి, షోర్ పవర్ ఫెసిలిటీ, ఒక మిలియన్ చెట్లు నాటే లక్ష్యంతో గ్రీన్ పోర్ట్ కార్యక్రమాలు వంటి కీలక ప్రాజెక్టులపై ముందుకు సాగుతోంది.ఈ రికార్డు స్థాయి కార్గో హ్యాండ్లింగ్‌తో, విశాఖపట్నం పోర్టు అథారిటీ భారత ప్రభుత్వ పోర్ట్ ఆధారిత అభివృద్ధి లక్ష్యాన్ని నెరవేర్చేందుకు మారిటైం ఇండియా విజన్ 2030 ప్రకారం ముందుకు సాగుతోంది.

# ప్రమాద ఘటనపై స్పందించిన పెమ్మసాని

- అవనిగడ్డ వద్ద కారు ప్రమాదంలో మృతి చెందిన తెనాలి వాసులు మృతుల బంధువులతో ఢిల్లీ నుంచి సంప్రదించిన పెమ్మసాని
- చికిత్స పొందుతున్న సందీప్ దంపతుల ఆరోగ్యంపై డాక్టర్లకు పెమ్మసాని సూచనలు
- ప్రభుత్వ సహకారం అందేలా ప్రయత్నిస్తానని భరోసా



గుంటూరు, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రజల పట్ల తనకున్న మానవత్వాన్ని పెమ్మసాని చంద్రశేఖర్ మరోసారి నిరూపించుకున్నారు. ఢిల్లీలో ఉంటూనే పార్లమెంటు ప్రజల బాగోగులపై, సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్న ఆయన మరోసారి తన బాధ్యతను నిర్వర్తించారు. తెనాలికి చెందిన గిడుగు రవీంద్ర మోహన్ బాబు కుటుంబానికి జరిగిన కారు ప్రమాద ఘటన పై గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించారు. ప్రమాదఘటనపై, సత్వర చర్యలపై సబ్ కలెక్టర్ శ్రీమతి సంజనా సిన్హాకు పలు సూచనలు కూడా అందజేశారు.

**వివరాల్లోకి వెళితే..**

కృష్ణాజిల్లా అవనిగడ్డలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తెనాలిలోని చెంచుపేటలో నివసిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందగా, ఇద్దరు విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తీవ్ర గాయాల నడుమ చికిత్స పొందుతున్నారు. ప్రమాదంలో గిడుగు రవీంద్ర మోహన్ బాబు (55), తల్లి అరుణ(52) తో పాటు ఐదేళ్ల చిన్నారి సాత్విక, మరో నెల రోజుల పసికందు మరణించడం విచారకరం. ఘటనలో తీవ్రంగా గాయపడిన గిడుగు సందీప్, పల్లవి ప్రస్తుతం విజయవాడలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఘటనను వార్తా కథనాల ద్వారా తెలుసుకున్న పెమ్మసాని గారు తక్షణమే స్పందిస్తూ మృతుల బంధువులను, ఆసుపత్రి వర్గాలను ఢిల్లీ నుంచి ఫోన్ ద్వారా సంప్రదించారు. ఓ వైపు పార్లమెంట్ సమావేశాలు పాల్గొంటూనే మరోవైపు స్పందిస్తూ, ఘటన జరగడానికి గల కారణాలను, అలాగే చికిత్స అందుతున్న విధానాన్ని వైద్యులను కూడా అడిగి తెలుసుకున్నారు. కాగా సందీప్, పల్లవిలకు మంగళవారం నాడు ఎంఆర్ఐ స్కాన్ తీసిన తర్వాత ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని అయితే, తొడ ఎముకలకు ఫ్రాక్చర్ అయినందువల్ల సర్జరీ చేసే అవకాశం ఉందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. చనిపోయిన తల్లిదండ్రుల, చిన్నారుల మృతదేహాలను తెనాలిలోని స్వగృహానికి ఇప్పటికే తరలించగా అక్కడి పరిస్థితిపైనా మృతుల చెందిన తెనాలిలోని బంధువులతో అక్కడి పరిస్థితిపై పెమ్మసాని గారు వాకబు చేశారు. ఆయన మాట్లాడుతూ జరిగిన ఘటనపై తాను దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నానని, గుండె నిబ్బరం చేసుకుని సందీప్ దంపతులకు అందరమూ అండగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం తరపున సాయం అందేలా చూసే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా సందీప్ బంధువులకు పెమ్మసాని వివరించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తమ కుటుంబం పట్ల స్పందించిన పెమ్మసాని గారి మానవతా దృక్పథానికి సందీప్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## భద్రాచలానికి భీమవరం నుంచి బస్సు సర్వీసు



భీమవరం, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భద్రాచలం శ్రీరామనవమి కల్యాణ మహోత్సవాలకు భీమవరం డిపో నుండి స్పెషల్ బస్ సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి మంగళవారం తెలిపారు. ఈనెల 5న శనివారం నుండి భక్తుల సౌకర్యార్థం భీమవరం కొత్త బస్టాండ్ నుండి స్పెషల్ బస్సులు నడుపుతున్నామని అన్నారు. స్పెషల్ సర్వీసులకు ఆన్ లైన్ రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయని, టికెట్ ధర రూ 410 అని తెలిపారు. ఈ అవకాశం భక్తులు వినియోగించుకోవాలని కోరారు.

## 200 విసినకర్రలతో అమ్మవారికి అలంకరణ



భీమవరం, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయకనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో వసంత నవరాత్రులు 3వ రోజు పురస్కరించుకుని మంగళవారం 200 విసనకర్రలతో అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటి అధ్వర్యంలో మద్దాల సత్యనారాయణ, లక్ష్మీ బ్రహ్మజీ దంపతుల సౌజన్యంతో అమ్మవారికి అభిషేకం, శ్రీచక్రార్చన, కుంకుమార్చన, నక్షత్ర హారతులు, నీరాజన మంత్ర పుష్పాలతో పూజలు నిర్వహించారు. అనంతరం కోటి విజయ గణేష్ కుమార్ దంపతుల సహకారంతో 200 విసనకర్రలతో అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పాలన

### వీరవాసరం మండలంలో రూ 90 లక్షలతో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి





భీమవరం, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పాలన అందిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఉగాది ఉత్సవాలు పల్లె పండుగలో భాగంగా వీరవాసరం మండలంలోని పలు గ్రామంలో సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. నవుడురు గ్రామంలో 36 లక్షలతో 3 సీసీ రోడ్లు, కొణితవాడ గ్రామంలో రూ13 లక్షలతో సీసీ రోడ్డు, ఉత్తరపాలెం గ్రామంలో రూ 10 లక్షలతో సీసీ రోడ్డు, రాయకుదురు గ్రామంలో రూ 10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లుతోపాటు పలు రోడ్లను సుమారు రూ 90 లక్షలతో రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. అన్ని గ్రామాల్లోనూ సిమెంట్ రోడ్డు వేయిస్తున్నామని, కోట్లాది రూపాయలతో గ్రామాలను సుందరీకరణ చేశామని అన్నారు. పల్లెల్లో పండుగ వాతావరణం తెచ్చేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆనాడు చంద్రబాబు స్ఫూర్తితో గ్రామాల్లో రోడ్లు వేశారని, గత జగన్ ప్రభుత్వం రోడ్లు వేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపిటీసీలు, ఎంపీపీలు, గ్రామ సర్పంచ్ లు, ఇన్ ఛార్జ్ లు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## పేదరికంలేని రాష్ట్రం లక్ష్యంగా కూటమి అడుగులు

-మంత్రి కొల్లు రవీంద్ర





మచిలీపట్నం, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నం 47వ డివిజన్ ఈడేపల్లిలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే రూ.4000 పెన్షన్ అందిస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు, నూరు శాతం వైకల్యం కలిగిన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. రాష్ట్రంలో ప్రస్తుతం 64 లక్షల మందికి ప్రతి నెలా రూ.2700 కోట్లను పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. ఏటా పెన్షన్ల కోసమే ఏకంగా రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పేదలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందనడానికి పెన్షన్ల పంపిణీయే నిదర్శనం. కృష్ణా జిల్లాలో 2,34,909 పెన్షన్లుండగా, మచిలీపట్నంలో సుమారు 30 వేల పెన్షన్లు అందిస్తున్నాం. ఒక వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే.. అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నాం. పెట్టుబడుల్ని ఆకర్షించి, పరిశ్రమల్ని ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు పెంచాలని భావిస్తున్నాం. తాజాగా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పి-4 కార్యక్రమాన్ని రూపొందించాం. పేదరికం అనేది లేని రాష్ట్రంగా ఏపీని మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలి. స్వయం ఉపాధి ద్వారా యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

**కిడ్నీ బాధితుడికి ఆత్మీయ పరామర్శ.. రెండు నెలల పెన్షన్ అందజేత**

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఈడేపల్లికి చెందిన వుయ్యూరు వీరభద్రరావును మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు ఆత్మీయంగా పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పానీ పూరీ బండి నడుపుకుంటూ జీవనం సాగించుకుంటున్నానని, కిడ్నీ వ్యాధి కారణంగా ఉపాధి కోల్పోయానని తెలుపగా.. వైద్య సదుపాయాలకు అండగా నిలుస్తానని మంత్రి హామీ ఇచ్చారు. పానీ పూరి బండి నడుపుతున్నప్పటికీ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడం పట్ల అభినందించారు. పెద్దకుమారుడు ఎంబీఏ చదువుతూ పానీ పూరీ బండి నడుపుతున్నట్లు చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం నుండి ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు. రెండు నెలలకు సంబంధించి రూ.30 వేల పెన్షన్ మొత్తాన్ని మంత్రి కొల్లు రవీంద్ర అందజేశారు.

## ముగిసిన అంగనవాడి శిక్షణా తరగతులు




రావులపాలెం ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

) రావులపాలెం మండల పరిధి ఈతకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎ గజలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలకు ఈనెల 28 న ప్రారంభమైన పోషన్ భీ-పధాయ్ భీ శిక్షణా తరగతులు మంగళవారం తో ముగిసాయి. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ గజలక్ష్మి మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్యం విషయంలో అంగనవాడి కార్యకర్తలు తగు జాగ్రత్తలు పాటిస్తూ వారిపై శ్రద్ధ వహించారన్నారు. 0-6 సం. పిల్లలను సంరక్షించడం, ఆటపాటల ద్వారా ఈ విద్యను అందించడం, ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించడం, తల్లిదండ్రులకు ఇవ్వడం, తదితర అంశాలపై ఆమె కార్యకర్తలకు అవగాహన కల్పించారు. శిక్షణా తరగతులకు భోజన సదుపాయం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సిడిపిఓ గజలక్ష్మి ఏర్పాటు చేసారు. ఈశిక్షణా కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగసత్యవేణి, ఫాతిమా బేగం, హిమశ్రీ, అరుంధతి అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రతి శనివారము నోబ్యాగ్ డే..

### ఆ రోజున విద్యార్థులు ఎలాంటి పుస్తకాల సంచులు పాఠశాలలకు తీసుకొని రావద్దని సూచించిన మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, ఏప్రిల్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంలో వినూత్న మార్పులు తీసుకొచ్చి విద్యావ్యవస్థను పటిష్టం చేస్తుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొలు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 47వ డివిజన్ ఈడేపల్లి లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం మంత్రి సమీపంలో ఉన్న మునిసిపల్ ప్రాథమిక బాలుర పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు విద్యార్థుల ప్రతిభాపాటవాలను పరీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు, విద్యాశాఖ మంత్రి ఎవరు, తానెవరు అని ప్రశ్నలు వేయగా వారు సరైన సమాధానాలు చెప్పడంతో మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ చాలా నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. మున్సిపల్ పాఠశాలలోని విద్యార్థులు చాలా చురుగ్గా ఉన్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద అందిస్తున్న ఆహారము బాగుందని సంతోషం వ్యక్తం చేశారన్నారు. గత 5 సంవత్సరాలుగా విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయిందని, గత ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలకు చాలా ఇబ్బందులు కలిగించి అవి మూతపడేలా చేసిందన్నారు. పదవ తరగతిలో చాలామంది విద్యార్థులు తప్పారని చెప్పారు. జీవో 117 అనుసరించి పాఠశాలల కలిపివేత వల్ల చాలా పాఠశాలలు మూతపడ్డాయన్నారు.






ఆ జీవోను తమ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఒక్క పాఠశాల కూడా మూసేది లేదన్నారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలలను ఎలా బలోపేతం చేయాలి అనే దృష్టితో తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే నెలలో 16 వేల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు రాబోతున్నారన్నారు.మరల పాఠశాలలు ప్రారంభించే సమయానికి తల్లికి వందనం పథకం అమలు చేస్తామన్నారు. విద్యా వ్యవస్థలో చాలా మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు ముఖ్యంగా తల్లిదండ్రుల కమిటీలు ఏర్పాటు చేసి వారే పాఠశాలల బాగోగులు, వసతులు చూసుకునేలా బాధ్యతలు అప్పగించామన్నారు. అంతేకాకుండా ప్రతి శనివారము నో బ్యాగ్ డే గా ప్రకటించి ఆ రోజున విద్యార్థులు ఎలాంటి పుస్తకాల సంచులు పాఠశాలలకు తీసుకొని రావద్దని సూచిస్తూ విద్యార్థులకు నీతి సూత్రాలు, ఆటలు చిన్నప్పటి నుండే నేర్పించి వారిలో మంచి ఆలోచనలు కలిగే విధంగా తీర్చిదిద్దాలనేది ముఖ్య ఉద్దేశమన్నారు ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యాశాఖ మంత్రి కి ఈ సందర్భంగా తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.ఈ పర్యటనలో మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ కౌన్సిలర్ పల్లిపాటి సుబ్రహ్మణ్యం, సచివాలయ అడ్మిన్ నవీన్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.





















# అప్పుడు రూ.30 అడిగేవాడు.. ఇప్పుడు రూ.30లక్షలు దక్కించుకున్నాడు

ముంబయి ఇండియన్స్ తరపున మరో పేస్ సంచలనం క్రికెట్ ప్రపంచానికి పరిచయమయ్యాడు. మొహాలికి చెందిన అశ్వనికుమార్ ఐపీఎల్‌లో అదిరిపోయే అరంగేట్రం చేశాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన తన తొలి మ్యాచ్‌లోనే 3 ఓవర్లు బౌలింగ్ వేసి.. 24 పరుగులు ఇచ్చి, 4 వికెట్లు కూల్చి రికార్డు సృష్టించాడు. కోల్‌కతా నడ్డి విరిచి 116 పరుగులకే ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ఆడిన తొలి మ్యాచ్‌తోనే అదరగొట్టిన అశ్వని కుమార్‌ను ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఇటీవలే ఐపీఎల్ వేలంలో రూ.30 లక్షలకు దక్కించుకుంది.



ఈ సందర్భంగా అశ్వని కుమార్ నాన్న హర్కేశ్ కుమార్ మీడియాతో మాట్లాడాడు. 'నా కుమారుడికి క్రికెటంటే ప్రాణం. ఎప్పటికప్పుడు తన నైపుణ్యం పెంచుకునేందుకు పరితపించేవాడు. ఎండనక, వాననక శ్రమించేవాడు. శిక్షణకు అస్సలు దుమ్మా కొట్టేవాడు కాదు. ట్రైనింగ్ ముగించుకుని ఎప్పుడో రాత్రి పదిగంటలకు ఇంటికి వచ్చి, తిరిగి ఉదయాన్నే అయిదుగంటలకు క్రికెట్ అకాడమీలో ఉండేవాడు. కొన్నిసార్లు సైకిల్ మీద కూడా అంతదూరం వెళ్లేవాడు. మరి కొన్ని సందర్భాల్లో షేర్‌ఆటోలో వెళ్లేందుకు రూ.30 నన్ను అడిగేవాడు. అలాంటి అశ్వని కుమార్‌ను ముంబయి ఇండియన్స్ రూ.30 లక్షలకు వేలంలో దక్కించుకుంది. తాను తీసుకున్న ప్రతిపైసాకూ అతడు న్యాయం చేశాడు. మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి వికెట్లు పడగొట్టి, ముంబయి విజయానికి కృషి చేశాడు' అని హర్కేశ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశాడు. 'అశ్వని కుమార్‌కు క్రికెట్లో జస్ప్రిత్ బుమ్రా, మిచెల్‌స్టార్క్ ఆదర్శం. వాళ్లలాగే బౌలింగ్‌లో రాణించాలని కలలు కనేవాడు. ఐపీఎల్‌లోకి రాక ముందు స్నేహితులు అతడికి బాల్స్ కొనిచ్చి సాయం చేశారు. ఎప్పుడైతే ఐపీఎల్ మెగా వేలంలో రూ.30 లక్షలు దక్కించుకున్నాడో అప్పుడు వెంటనే మాకు చుట్టుపక్కల ఉండే అకాడమీలకు క్రికెట్ కిట్లు, బంతులను విరాళంగా ఇచ్చాడు. తన పేరున్న జెర్సీ వేసుకునేందుకు అశ్వని కలలు కనేవాడు. ఇప్పుడు అతని పేరున్న జెర్సీ వేసుకునేందుకు పిల్లలంతా తప్పకుండా ఆసక్తి చూపుతారు' అని అశ్వని కుమార్ సోదరుడు శివ్‌రానా అన్నాడు.

# విరాట్, రోహిత్ A+లోనే కొనసాగే అవకాశం!


టీమ్‌ఇండియా దిగ్గజాలైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 వరల్డ్‌కప్ 2024 విజయం తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరలో ప్రకటించనున్న బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో వారు A+ నుంచి A గ్రేడ్‌కు వస్తారని క్రీడా వర్గాలు ఊహిస్తున్నాయి. టెస్టు, వన్డే, టీ20 ఈ మూడు ఫార్మాట్లలో ప్రాతినిధ్యం వహిస్తూ రాణిస్తున్న వారికే బీసీసీఐ నుంచి A+ కాంట్రాక్టు దక్కే అవకాశముంది. కానీ మేటి క్రికెటర్లైన రోహిత్, కోహ్లీకి అదే గ్రేడ్ కొనసాగించి బీసీసీఐ గౌరవించనున్నట్లు తెలుస్తోంది!



గతంలో దేశవాళీ క్రికెట్‌లో ఆడని కారణంగా శ్రేయస్ అయ్యర్(%హ్రత్రీవఋం ×ఎవతీ%) బీసీసీఐ ఆగ్రహానికి గురయ్యాడు. దీంతో సెంట్రల్ కాంట్రాక్టు జాబితా నుంచి తన స్థానం కోల్పోయాడు. ఈ సీజన్‌లో ముంబై తరపున రంజీల్లో శ్రేయస్ సత్తా చాటాడు. అయిదు మ్యాచుల్లో 68.57 యావరేజ్, 90.22 స్ట్రైక్ రేట్‌తో 480 పరుగులు చేశాడు. అలాగే సయ్యద్‌ముస్తాక్ అలీ ట్రోఫీలో తొమ్మిది మ్యాచుల్లో 345 పరుగులు రాబట్టాడు. విజయ్‌హజారే ట్రోఫీలో అయిదు మ్యాచుల్లో 325 రన్స్ చేసి రాణించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ 243 పరుగులతో భారత జట్టు తరపున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. టీమ్‌ఇండియా టోర్నీ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో అతడికి కూడా జాబితాలో చోటు దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం. 'రోహిత్, విరాట్ కోహ్లీ %ూ% గ్రేడ్‌లోనే కొనసాగుతారు. వారు 7 ఏడుకోట్ల రూపాయల వార్షిక ప్యాకేజీని పొందుతారు. వారు టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయినా సరే వారి గ్రేడ్ తగ్గదు. వారు టీమ్‌ఇండియా కోసం ఎంతో కృషి చేశారు. ఎన్నో విజయాలందించారు. కాంట్రాక్టులో అదే గ్రేడ్ కొనసాగించి క్రికెట్ బోర్డు వారిని గౌరవించాలనుకుంటోంది. శ్రేయస్ అయ్యర్ కూడా తిరిగి

## రోహిత్ శర్మ కాబట్టే ఇంకా జట్టులో స్థానం ఉంది: మైఖేల్ వాన్

ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబయి ఎట్టకేలకు బోణీ కొట్టింది. డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ విజయం సాధించింది. కానీ రోహిత్ శర్మ మాత్రం మరోసారి విఫలమయ్యాడు. కేవలం 13 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ బాటపట్టాడు. పేలవ ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న రోహిత్.. ఈ సీజన్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లోనూ ఆకట్టుకోలేకపోయాడు. దీంతో అతడిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ రోహిత్‌పై కాస్త కఠిన వ్యాఖ్యలు చేశాడు. "రోహిత్ శర్మ ప్రస్తుతం ముంబయి ఇండియన్స్‌కు కెప్టెన్ కాదు. కేవలం బ్యాటర్‌గా మాత్రమే ఉన్నాడు. ఒక్కసారి అతడి గణాంకాలు చూడండి. ఇవే పరుగులు వేరే ఆటగాడు చేసి ఉంటే.. ఈ పాటికే జట్టులో స్థానం



కోల్పోవాల్సి వచ్చేది. అతడు రోహిత్ శర్మ కాబట్టే ఇంకా టీంలో కొనసాగుతున్నాడు. ఇలాంటి అద్భుతమైన ఆటగాడి నుంచి ఈ ప్రదర్శన సరికాదు. అతడు కచ్చితంగా పరుగులు చేయాల్సిన అవసరం ఉంది. అలా అని అతడిని టీమ్ నుంచి తప్పించమని చెప్పడం నా ఉద్దేశం కాదు. రోహిత్ శర్మ తిరిగి తన ఫామ్ అందుకోవాలి. ముంబయి తరపున కచ్చితంగా పెద్ద స్కోర్స్ చేయాల్సిన అవసరం ఉంది" అని మైఖేల్ వాన్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు.

ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ముంబయి ఆడిన మూడు మ్యాచుల్లో రోహిత్ శర్మ 0, 8, 13 పరుగులు చేశాడు. మొత్తం 21 రన్స్ మాత్రమే చేయగలిగాడు. చివరి అయిదు ఐపీఎల్ సీజన్లలోనూ రోహిత్ కేవలం ఒకసారి మాత్రమే 400 పరుగుల మార్కును అందుకున్నాడు.

# '300' పక్కన పెడితేనే.. సన్'రైజింగ్'..!



వచ్చామా.. కొట్టామా.. వెళ్లామా.. ఇదీ సన్‌రైజర్స్ హైదరాబాద్ (%హబఅతీఱంవతీం నఎనవతీబు౧ఋం%) వ్యూహం. అదే గతేడాది ఐపీఎల్ ఫైనల్‌కు చేర్చింది. '300' మార్క్‌ను తాకే తొలి జట్టుగా ఆవిర్భవించడం ఖాయమనే వ్యాఖ్యలు వినిపించాయి. కానీ, ఈ సీజన్‌లో పరిస్థితి తారుమారైంది. తొలి మ్యాచ్‌లో మినహా మిగతా రెండింట్లో కనీసం '200' కొట్టలేదంటే ఎస్‌ఆర్‌హెచ్ పరిస్థితి ఏంటో అర్థమవుతోంది. అత్యుత్తమం నుంచి అథఃపాతాళానికి పడిపోతోంది. ఇందుకు కారణాలు అనేకం. అందులో కీలకమైనవేంటో చూద్దాం..!

'ఎలాంటి పరిస్థితుల్లోనైనా దూకుడుగా ఆడటమే మా లక్ష్యం. ప్రత్యర్థిపై ఒత్తిడి తెస్తాం' అని ప్రతి మ్యాచ్‌కు ముందు ప్యాట్ కమిన్స్ చెబుతుంటాడు. అవును ఇలాంటి ఆటతీరు అంతా బాగున్నప్పుడు ఫర్వాలేదు. కానీ, కష్టాల్లో పడిన సమయంలోనూ మేం మారం అంటే ఫలితం ఎలా ఉంటుందో సన్‌రైజర్స్‌కు ఇప్పటికే అర్థమై ఉంటుంది. జట్టులోని లోటుపాట్లపై దృష్టిపెట్టాల్సిన సమయమిదే. ఇప్పుడు కేవలం మూడు మ్యాచులు మాత్రమే ముగిశాయి. కంగారు పడాల్సిన అవసరం లేదు. అలాగని సమస్యలను వదిలిపెట్టకూడదు. బ్యాటింగ్‌లో కేవలం ఒకరిద్దరిపైనే ఆధారపడటం.. బౌలింగ్‌లో 'స్టార్లు' ఇబ్బంది పడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. ఇక ఫీల్డింగ్‌లోనూ మెరుపులు తగ్గాయనేది క్రికెట్ విశ్లేషకుల మాట.

### వారు కొడితేనే..

గత సీజన్‌తోపాటు ఈసారి ఐపీఎల్ మొదటి మ్యాచ్‌లో ఓపెనర్ల దూకుడు తెలిసిందే. రికార్డుల మీద రికార్డులు కొల్లగొట్టారు. తొలి మ్యాచ్‌లోనే 286 పరుగులు చేసిందంటే దానికి కారణం అభిషేక్ శర్మ - ట్రావిస్ హెడ్ పార్టనర్‌షిప్. అయితే, గత రెండు మ్యాచుల్లో వీరిద్దరిలో ఒకరు త్వరగా పెవిలియన్‌కు చేరడంతో ఎస్‌ఆర్‌హెచ్‌కు పెద్ద దెబ్బ. పక్కాగా ప్లాన్ చేసి మరీ వీరిని కట్టడి చేసేందుకు ప్రత్యర్థి బౌలర్లు ప్రయత్నించి సఫలమయ్యారు. రాజస్థాన్‌పై సెంచరీతో ఫామ్ అందుకొన్న ఇషాన్ కిషన్ ఆ తర్వాత తేలిపోయాడు. ఇక సెకండ్ డౌన్‌లో వస్తోన్న తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి ఆటతీరు ఈసారి నిరాశాజనకమే అని చెప్పొచ్చు. తన స్థాయికి తగ్గ ఆటను ఆడటంలేదు. అనికేత్ సత్తా చాటుతున్నా.. అభినవ్ మనోహర్ మాత్రం జట్టు నుంచి తప్పించాల్సిన పరిస్థితిని తెచ్చుకున్నాడు. హెన్రిచ్ క్లాసెన్ మిడిలార్డర్‌లో పోరాటం సరిపోవడంలేదు. త్వరగా వికెట్లు పడటంతోపాటు రన్‌రేట్ కొనసాగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. పాట్ కమిన్స్ ఆల్‌రౌండ్ షో ఇంకా బయటకు రాలేదు.

### సీనియార్టీ ఏమైంది?

గత సీజన్ వరకు సన్‌రైజర్స్ బౌలింగ్ అంటే ప్రత్యర్థులకు హడల్. ఎంత స్వల్ప లక్ష్యమైనా సరే కాపాడుకొని విజయం సాధించడం ఈ జట్టు ప్రత్యేకత. దానికి కారణం తొలి స్పెల్‌లోనే భువనేశ్వర్ కుమార్ వికెట్లు తీసి బ్రేక్ ఇచ్చేవాడు. ఆ తర్వాత కమిన్స్‌తోపాటు స్పిన్నర్లు ప్రత్యర్థి భరతం పట్టేవారు. కానీ, ఈసారి భారీ స్కోరు చేసినా గెలుస్తామనే నమ్మకం లేదు. భువీని వదిలేసిన ఎస్‌ఆర్‌హెచ్ షమీని తీసుకుంది. కేవలం బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే హైదరాబాద్ పిచ్‌పై బౌలర్లను బాధ్యులను చేయడమూ తగదనే పలువురి వాదన. అయితే, బౌలింగ్‌కు అనుకూలంగా ఉండే మైదానాల్లోనూ షమీ, కమిన్స్ ఆరంభంలో ధారాళంగా పరుగులు ఇవ్వడం అభిమానులను ఆందోళకు గురి చేసే అంశం. హర్షల్ పటేల్ పాత బంతితో అడ్డుకట్ట వేస్తున్నాడు. కొత్త బౌలర్ జీషన్ అన్సారి తన తొలి మ్యాచ్‌లోనే 3 వికెట్లు తీసినా పరుగులు ఎక్కువగానే ఇచ్చాడు. అభిషేక్ శర్మ వంటి పార్ట్‌టైమ్ స్పిన్నర్‌తోనే పవర్ ప్లేలో ఓవర్లు వేయిస్తున్నారంటేనే ఎస్‌ఆర్‌హెచ్ బౌలింగ్ యూనిట్ బలహీనతను బయటపెట్టుకున్నట్లైంది.


### అదొక్కటే లక్ష్యం కాకూడదు..

సన్‌రైజర్స్‌కు బ్యాటింగ్ ఇవ్వాలంటే.. ప్రత్యర్థులు హడలెత్తే పరిస్థితి నుంచి ఏం ఫర్వాలేదులే అనేదాకా వచ్చింది. కేవలం 300 పరుగులను కొట్టడమే లక్ష్యం కాకుండా.. పిచ్‌ను బట్టి ప్రత్యర్థికి ఎంత టార్గెట్‌ను ఇవ్వాలనేది ఆలోచించాలి. గత రెండు మ్యాచుల్లో 220 పరుగులు చేసి ఉంటే కచ్చితంగా ఎస్‌ఆర్‌హెచ్ గెలిచి ఉండేది. పవర్‌ప్లేలో వికెట్లు పడిన తర్వాత.. ఆచితూచి ఆడి పరిస్థితిని మెరుగుపర్చాల్సిన బ్యాటర్లే అనవసరమైన షాట్లకు పోయి జట్టును మరింత కష్టాల్లో పడేస్తున్నారు. ప్రతిసారీ దూకుడు పనికిరాదని ఇప్పటికే అర్థమై ఉండాలి. మంచి టార్గెట్‌ను ఉంచితే.. బౌలర్లూ స్వేచ్ఛగా బంతులేసి కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తారు. అలాంటి వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మేనేజ్‌మెంట్‌తోపాటు కెప్టెన్‌పైనే ఉంది.

# వెస్టిండీస్ టీ20 కెప్టెన్‌గా హోప్

## టెస్టు కెప్టెన్సీకి బ్రాత్‌వైట్ గుడ్‌బై

సెయింట్‌జాన్స్: వెస్టిండీస్ వన్డే జట్టు సారథి షై హోప్.. టీ20 జట్టుకూ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. ఆల్‌రౌండర్ రోమన్ పావెల్ నుంచి అతను బాధ్యతలు తీసుకోనున్నాడు. పావెల్ 2023 మే నుంచి విండీస్ టీ20 కెప్టెన్‌గా ఉన్నాడు. మరోవైపు జేసన్ హోల్డర్ తర్వాత నాలుగేళ్లుగా టెస్టు జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఓపెనర్ క్రెయిగ్ బ్రాత్‌వైట్.. ఆ బాధ్యతల నుంచి తప్పుకొన్నాడు. జూన్-జులైలో సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో విండీస్ టెస్టు సిరీస్ ఆడనుంది.



ఆలోపు కొత్త కెప్టెన్‌ను ప్రకటించనున్నారు. "తాను బాధ్యతల నుంచి తప్పుకోవడానికి ముందే జట్టు సంధి దశను అధిగమించాలని బ్రాత్‌వైట్ కోరుకున్నాడు. అది పూర్తి కాగానే రాజీనామాను ప్రకటించాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాతో సిరీస్‌కు కొత్త నాయకత్వం రావాలని అతను భావించాడు. 100 టెస్టుల మైలురాయికి రెండు మ్యాచ్‌ల దూరంలో ఉన్న బ్రాత్‌వైట్‌కు ఈ సిరీస్ ఎంతో ప్రత్యేకం. అదనపు బాధ్యతలు లేకుండా ఈ సిరీస్‌లో బ్యాటింగ్ మీద దృష్టిసారించాలనుకుంటున్నాడు. టెస్టు జట్టు ఎదుగులలో కీలక పాత్ర పోషించిన బ్రాత్‌వైట్‌కు కృతజ్ఞతలు. రాబోయే కొన్ని వారాల్లో కొత్త కెప్టెన్‌ను ప్రకటిస్తాం" అని వెస్టిండీస్ క్రికెట్ బోర్డు పేర్కొంది.

